PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 127 | 21 శుక్రవారం ఆగస్టు2026 పేజీలు : 08 | వెల: 02


Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ

# కాంగ్రెస్ నివాళి







★ రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి
★ వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం
★ ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(ప్రజా సీమ )**

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూదేశవారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశాయల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం

# ముగిసింది...

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి



లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## వికసిత్ భారత్ నిర్మాణంలో

# దక్షిణాది కీలకం

**ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సిఎం చంద్రబాబు**



**చెన్నై,ఆగస్ట్20(ప్రజా సీమ )**

వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది ప్రాంతం కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆకాంసీఎం సూచించారు. గురువారం తమిళనాడులోని మహాబలిపురంమధ్య సహకారమే లక్ష్యమని తెలిపారు. దేశ జీడీపీచుకోలేదన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం్గానించేలా ఈ రవాణా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానిం చాలనీ చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేలా మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు.

### దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

# మన మధ్య బలమైన సహకారం అవసరం:



- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకా రంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ...మిగతా 2 లో...


## సీబీఎస్ఈ 3 భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రణాళికను పునఃపరిశీలించాలని బోర్డుకు ఆదేశం

మూడు భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు అభ్యంతరం

ఈ విధానం అమలుపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశం

సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడు భాషల విధానం అమలు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ విద్యా విధానం (ఎన్జూ 2020) అమలును తాము అనవసర ఒత్తిడి పడకూడదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ విధానం యొక్క ఆచరణాత్మక అమలుపై మరోసారి సమగ్రంగా అధ్యయనం చేయాలని బోర్డును ఆదేశించింది.



## మత్స్యకారుడి ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం

- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**అమరావతి,ఆగస్ట్20 (ప్రజా సీమ )**

సముద్రంలో గల్లంతైన మత్స్యకారుడు అప్పన్న ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు, కోస్ట్‌గార్డ్ సమన్వయంతో విస్తృతంగా గాలింపు చేపట్టాలని ్ల దూరంలో బోటు ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో అప్పన్న గల్లంతయ్యారని ఆదేశించారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి తెలిపారు.





## ప్రత్యక్ష పద్ధతిలో స్థానిక ఎన్నికలు

- అభినందనీయమన్న ఎంపి శ్రీభరత్

**విశాఖపట్నం,ఆగస్ట్20 (ప్రజా సీమ )**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యక్ష పద్ధతిలో జడ్పీ ఎన్నిక జరగాలంటూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని విశాఖ ఎంపీ శ్రీభరత్ అభినందించారు. గురువారం విశాఖ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఎంపీ తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలు నుంచి రాష్ట్రం ఇంకా పూర్తిగా రికవరీ అవ్వలేదని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో మంచి ప్రతిపక్షం లేదని... ప్రతిపక్షంలో ఉన్నవారికి వారి పాత్ర అర్థం కావడం లేదని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వలన నీటి సమస్య తలెత్తుతోందన్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని డేటా సెంటర్ల వలన నీటి సమస్య వస్తోందని కొన్ని శక్తులు ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. డేటా సెంటర్లు రావడానికి ఇంకా రెండు సంవత్సరాలు సమయం పడుతుందని తెలిపారు. వర్షాలపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. పోలవరం నీటిని విశాఖకు తీసుకు వస్తున్నారని, నదులన్నీ అనుసంధానం అయిన తర్వాత దక్షిణ భారతదేశంలో నీటి సమస్య తగ్గుతుందని ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు

# వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం

మొదటిపేజీ తరువాయి

ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారమే లక్ష్యమని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందని ఆయన గుర్తు చేశారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 సంస్థలు.. 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఆయన ప్రతిపాదించారు. కుప్పం మీదుగా బు÷-లలెట్ ట్రైన్ నడపాలని పేర్కొన్నారు. రాజధాని అమరావతి – బెంగళూరు – చెన్నై నగరాలను అనుసంధానించేలా ఈ రవాణా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానిం చాలనీ చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేలా మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్ ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. రాజధాని అమరావతికి చట్టబద్ధ రాజధాని హోదా సాధించామని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేశారు. వనరుల లోటు, సెక్షన్ 56లోని అంశాలను పరిష్కరించాలనీ కేంద్రాన్ని ఆయన కోరారు. దుగ్గరాజుపట్నం పోర్టు, గ్గి÷నైరీ ప్రతిపాదనలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి స్పష్టం చేశారు.అలాగే కడప జేఎస్‌డబ్ల్యూ రైల్వే లింక్‌కు కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలన్నారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకుపైగా నీటిని మళ్లించే ప్రతిపాదన ఉందన్నారు. గోదావరి – కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గంగా – కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక ఆవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు.సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారని ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. సీనియర్ నాయకుడిగా విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారంటూ సీఎం చంద్రబాబును కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు.

# ‘స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు’.. కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

మొదటిపేజీ తరువాయి

చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది” అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు.బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. “వందేమాతరం” అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు.వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు.కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం:

మొదటిపేజీ తరువాయి

దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ఆర్థిక కూటమిగా ఎదగాలి తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.‘డ్రగ్స్ రహిత దక్షిణ భారతం’ కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీరంతో అభివృద్ధి దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు. నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. “బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది” అని ఆయన చెప్పుకొచ్చారు.

# ధాన్యం బకాయిల ఎగవేత

## రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం

## ఇడికి నివేదిక అందచేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజా సీమ )

తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం.. హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళు ?మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యం బకాయిలను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లర్లపై కఠిన చర్యలకు పోలీస్ శాఖ కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 9 మంది రైస్ మిల్లర్లపై పీడీ యాక్ట్ ప్రయోగించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం, బకాయిలను భారీగా పెండింగ్‌లో ఉంచడం, ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు అనుమానాలు ఉండటంతో ఈ చర్యలకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# పిఠాపురం ప్రభుత్వ ఆస్పత్రుల్లో రాత్రివేళ ఆకస్మిక తనిఖీలు

## 24 గంటల వైద్య సేవలు అందేలా చర్యలు - ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాలు

పిఠాపురం (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాత్రివేళ వైద్య సేవల పరిస్థితిని పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ బుధవారం రాత్రి పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడి వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రాత్రి వేళల్లో ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందుతుందా, వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారా, అత్యవసర మందులతో పాటు అవసరమైన ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా, ఆరోగ్య కేంద్రాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయా అనే అంశాలపై ఆయన వివరాలు సేకరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండటం అత్యంత ముఖ్యమని ఓదూరి కిషోర్ తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు అందించడమే ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ లక్ష్యమని ఆయన తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకం పెంచేలా ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది అందుబాటు, మందుల నిల్వలు వంటి అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని ఓదూరి కిషోర్ తెలిపారు.





# చిత్రాడ ఇండియన్ బ్యాంకులో ఘనంగా కస్టమర్స్ డే వేడుకలు

పిఠాపురం (ప్రజా సీమ ):






పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలోని ఇండియన్ బ్యాంకు బ్రాంచ్‌లో గురువారం కస్టమర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గంగాధర్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కిషోర్ ఖాతాదారులతో సమావేశమై బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలు, ప్రొడక్ట్స్‌తో పాటు ప్రభుత్వ భద్రతా, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా పిఎమ్జెడివై , పిఎమ్జెజెబివై పి ఎమ్ ఎస్ బి వై , ఏ పి వై,తదితర పథకాల గురించి ఖాతాదారులకు వివరించారు. అలాగే ఇన్సూరెన్స్ పథకాలు, వాటి ప్రయోజనాలపై ఖాతాదారులు అడిగిన సందేహాలను నివృత్తి చేసి, అవసరమైన సమాచారాన్ని అందించారు.కస్టమర్ సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు ఖాతాదారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులు బ్యాంకుతో తమకు ఉన్న అనుభవాలను, బ్యాంకు సిబ్బంది అందిస్తున్న సేవలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. బ్యాంకు సిబ్బంది సానుకూలంగా స్పందిస్తూ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు

## ప్రతిరోజూ ఎక్కడో ఓచోట నేరాలు

## బీఆర్‌ఎస్ మహిళా నాయకురాళ్లు

(ప్రజా సీమ )

రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని బీఆర్‌ఎస్ మహిళా నాయకురాళ్లు ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా ఏదో మూల ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాంతిభద్రతలను గాలికొదిలేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి మాట్లాడారు.ఒక్క ఇంట్లోనే ఆరుగురు మహిళలు హత్యకు గురయిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురిం చిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి, మద్యం వల్ల యువత బలైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువు చెప్పే టీచర్‌కు విద్యార్థుల నుంచి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కరీంనగర్ లో పట్ట పగలు జ్యువెల్లరీ షాప్ లో దొంగతనం, కేంద్ర మంత్రి కుమారుడు యువతిపై అసభ్యప్రవర్తన, విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు తదితర ఘటనలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలో కేసీఆర్ షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించారని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి వ్యాపారాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని వెల్లడించారు. డ్రగ్స్ అరికట్టడంలో ఈగల్ ఫోర్స్ పని చేస్తుందా ? ఈగలు కొడుతుందా అనే అనుమానం వస్తోందని విమర్శించారు. కొండమల్లెపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య వెనుక డ్రగ్స్ మాఫీయా హస్తంపై విచారణ చేయాలని, ఈ హత్య వెనుక ఏమైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

# ఉచిత ఆధార్ క్యాంప్‌లో నెట్‌వర్క్ సమస్యలు.

## ప్రజలకు తప్పని ఇబ్బందులు

పిఠాపురం నియోజకవర్గం (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఎండపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆధార్ క్యాంప్‌లో నెట్‌వర్క్ సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి.ఆధార్ సేవల కోసం పలువురు ప్రజలు సచివాలయానికి చేరుకోగా, నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోవడంతో సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల నుంచి తీసుకువచ్చి క్యాంప్‌కు హాజరయ్యారు. ఒకవైపు పాఠశాల సమయం ముగుస్తుండగా, మరోవైపు ఆధార్ సేవలు అందకపోవడంతో తల్లిదండ్రులు, పిల్లలు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.ఉచిత ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేసినప్పటికీ, సాంకేతిక సమస్యల కారణంగా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించి, ఆధార్ సేవలు సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పిఠాపురం మంగరావయమ్మపేట పీహెచ్‌సీలో మందుల కొరత తీర్చాలి

పిఠాపురం, (ప్రజా సీమ )

పిఠాపురం పట్టణంలోని మంగరావయమ్మపేట ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో అన్ని రకాల అత్యవసర మందులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సామాజిక కార్యకర్త వజ్రపు బాబి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు.ఈ పీహెచ్‌సీ పరిధిలోని 1వ, 30వ వార్డులతో పాటు మొత్తం ఏడు సచివాలయాల ప్రజలు వైద్య సేవల కోసం ఈ కేంద్రంపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ప్రతిరోజూ 100 మందికి పైగా రోగులు ఓపీకి వస్తున్న నేపథ్యంలో మందుల కొరత కారణంగా పేద, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.
ఎప్పటిలాగే రోగులకు ఓపీ పుస్తకాలు అందించిన వజ్రపు బాబి, పీహెచ్‌సీలోని సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రోగులు ఆసుపత్రిలో కొన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో లేకపోవడంతో బయట మందులు కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ప్రాథమిక వైద్యం కోసం వచ్చే పేదలకు మందులు అందుబాటులో లేకపోవడం బాధాకరమని బాబి అన్నారు. రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతున్నందున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి పీహెచ్‌సీలో అవసరమైన అన్ని రకాల మందులను సమృద్ధిగా నిల్వ ఉంచాలని అగ్రహారం ప్రాంత ప్రజల తరపున ఆయన కోరారు.



## పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సంకల్ప్ మెటీరియల్ పంపిణీ

పిఠాపురం,(ప్రజా సీమ ):

పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈఓ డా. జ్యోతుల రాంబాబు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా కార్యకలాపాలను పరిశీలించి, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు.రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల పరీక్షా సన్నద్ధతకు ఉపయోగపడే "సంకల్ప్" స్టడీ మెటీరియల్‌ను డీఐఈఓ విద్యార్థులకు పంపిణీ చేశారు. మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని పాఠ్యాంశాలను క్రమబద్ధంగా చదివి పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని సూచించారు.ఈ సందర్భంగా డీఐఈఓ డా. జ్యోతుల రాంబాబు మాట్లాడుతూ, ప్రస్తుత సమయాన్ని సద్వినియోగం చేసుకుని సంకల్ప్ మెటీరియల్‌ను క్రమం తప్పకుండా చదవాలని, పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇది మంచి మార్గదర్శిగా ఉపయోగపడుతుందని అన్నారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైనవని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల పరీక్షా సన్నద్ధతకు సంకల్ప్ మెటీరియల్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. డీఐఈఓ కళాశాలను సందర్శించి విద్యార్థులకు విలువైన సూచనలు ఇవ్వడంతో పాటు మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని తీసుకుని ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్దేశించుకుని, పబ్లిక్ పరీక్షలను విజయానికి తొలి మెట్టుగా భావించి క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ప్రిన్సిపల్ సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు శ్రీ రామకృష్ణ, శ్రీ డి.వి.వి. నాగేశ్వర్ రెడ్డి, శ్రీ కాశీ విశ్వనాథ్, శ్రీ ఇ.జె. డేనియల్, శ్రీ చిన్నబ్బాయి, శ్రీమతి లలిత మేరీతో పాటు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.డీఐఈఓ సందర్శన, విలువైన మార్గదర్శకత్వం, సంకల్ప్ మెటీరియల్ పంపిణీ విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు పబ్లిక్ పరీక్షలపై మరింత నమ్మకాన్ని కలిగించింది





# ప్రజా సీమ ఎఫెక్ట్..

# కదిలిన యంత్రాంగం

**శిథిలావస్థలో గొల్లప్రోలు పశువైద్యశాలపై అధికారుల పరిశీలన**

**నూతన భవనం నిర్మించాలని రైతులు, పశుపోషకుల విజ్ఞప్తి**





కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలోని శిథిలావస్థకు చేరుకున్న పశువైద్యశాల భవనంపై ప్రచురితమైన 'ప్రజా సీమ' కథనానికి స్పందన లభించింది. ప్రమాదకరంగా మారిన భవనంలో సిబ్బంది విధులు నిర్వహించడంతో పాటు పశువులకు వైద్యం చేయించేందుకు వచ్చే రైతులు, పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు.
ఈ నేపథ్యంలో బుధవారం గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, జనసేన నాయకుడు బలిరెడ్డి గంగాబాబు తదితరులు పశువైద్యశాలను సందర్శించి భవనం పరిస్థితిని పరిశీలించారు. భవనంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, వైద్యం కోసం వచ్చిన రైతులు, పశుపోషకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

### ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం

పశువైద్యశాల భవనం చాలాకాలంగా శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం పైకప్పు, గోడలకు సంబంధించిన పెచ్చులు ఊడిపడుతున్నాయని, రోజురోజుకూ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లోనే విధులు నిర్వహించాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు. పశువులకు వైద్యం చేయించేందుకు వచ్చే రైతులు, పశు పోషకులు సైతం భవనం పరిస్థితిని చూసి భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

### ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి రాక

గొల్లప్రోలు మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రతిరోజూ రైతులు తమ పశు వులకు వైద్యం చేయించేందుకు ఈ పశు వైద్యశాలకు వస్తుంటారు. పాడి పశువులు, వ్యవసాయ అవసరాలకు వినియోగించే పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు ఈ ఆసుపత్రే వారికి ప్రధాన ఆధారంగా ఉంది.అయితే భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో వైద్య సేవలు పొందే సమయంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో సేవలు పొందాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కథనంతో అధికారుల దృష్టికి సమస్య

గొల్లప్రోలు పశువైద్యశాల దుస్థితిపై 'ప్రజా సీమ'లో ప్రచురితమైన కథనం సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. భవనం ప్రమాదకర పరిస్థితి, సిబ్బంది ఇబ్బందులు, రైతులు--పశుపోషకుల భద్రతకు పొంచి ఉన్న ముప్పును కథనం ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు స్పందించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు పశువైద్యశాలను పరిశీలించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అయితే కేవలం పరిశీలనతో సరిపెట్టకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

### కొత్త భవనం నిర్మించాలి

శిథిలావస్థకు చేరుకున్న ప్రస్తుత భవనాన్ని తొలగించి, అదే ప్రదేశంలో లేదా అనువైన ప్రాంతంలో ఆధునిక వసతులతో నూతన పశువైద్యశాల భవనం నిర్మించాలని రైతులు, పశుపోషకులు విజ్ఞప్తి చేస్తున్నారు. పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలతో కొత్త భవనం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇందుకు అవసరమైన స్థల పరిశీలన, అంచనాల తయారీ, నిధుల మంజూరు వంటి ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### పరిశీలనతో ఆగకుండా చర్యలు

పశు వైద్యశాలను అధికారులు పరిశీలించడం తొలి అడుగేనని, ఇకపై తక్షణ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు నూతన భవన నిర్మాణానికి చర్యలు ప్రారంభిం చాలని స్థానికులు కోరుతున్నారు.ప్రతిరోజూ పశువైద్యశాలకు వచ్చే రైతులు, పశుపోషకులు, సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని, అవసరమైన నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని వారు కోరుతున్నారు. 'ప్రజా సీమ' కథనంతో కదిలిన యంత్రాంగం సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు చర్యలు కొనసాగించాలని రైతులు, పశుపోషకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించం

**- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి**

**- కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన**

మదనపల్లె (ప్రజా సీమ) :

మార్పు రావాలి,మార్పు కావాలి అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో మదనపల్లె కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు.ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ,ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కె.మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని గాలికొదిలేసి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖను సక్రమంగా నిర్వహించలేని నైతిక బాధ్యతతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బి.టి. కళాశాలకు యూనివర్సిటీ స్థాయి కల్పించాలని,మదనపల్లె మెడికల్ కళాశాలను పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని,మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు,అధ్యాపక పోస్టులను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని,పాఠశాలలు,కళాశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు .ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,సంక్షేమ వసతి గృహాలకు నిధులు పెంచి విద్యార్థులకు మెరుగైన భోజనం,వసతి,మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు .విద్యను ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ చేసే విధానాలను తక్షణమే నిలిపివేయాలని



మాధవ్ డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదన్నారు .విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తామని,అవసరమైతే ప్రభుత్వాన్ని కదిలించే స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని మాధవ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి మరింత ఉధృతమైన ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఏఐఎస్ఎఫ్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయ కులు తరుణ్,నవ్య ,విష్ణు,వినయ్, మస్తాన్,సిరి, ల
విశాల్,గౌత మ్కిరణ్, మొహమ్మద్ ఆసిఫ్,మనోజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెనగలూరు మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పెనగలూరు ప్రజా సీమ :





పెనగలూరు మండలంలోని కొత్తపల్లి ముస్లిం కాలనీ కి చెందిన షేక్ షర్మిల రూ.41887, మరియు షేక్ గౌసియా రూ.22901 ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ =వశ్రీఅవట ఖీబఅ) ద్వారా మంజూరైన చెక్కులను అందజేయడం జరిగింది.రైల్వే కోడూరు నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి సిఫారసుతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కస్తూరి విశ్వనాథ నాయుడు మరియు కేకే చౌదరి కీ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెనగలూరు మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి , షేక్ షామీర్ భాష , తాటిబోయిన ధన, కోల మురళి, డాక్టర్ రామకృష్ణయ్య, ఆదాల నవీన్, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

- ఘనంగా సద్భావన దివస్ వేడుకలు

- రాజీవ్ చిత్రపటానికి ఘన నివాళులు

**వేంపల్లె ప్రజాసీమ:**

భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి కొనియాడారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సద్భావన దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని, ఏఐసిసి అధ్యక్షునిగా రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు చేశారన్నారు. యువత పక్షపాతి, మహిళా పక్షపాతిగా అనేక సంస్కరణలను రుపొందించి అమలు చేసిన ఘనత, చరిత్ర రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని, ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి శ్రీకారం చుట్టిన దార్శనికుడని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఎల్టీటిఇ ఉగ్రవాదుల చేతిలో ఆత్మ బలిదానం అయ్యారన్నారు. శాంతి, జాతీయ సమైక్యత, మతసామరస్యం పెంపునకు ఆయన జయంతి రోజును సద్భావన దివస్ గా ప్రకటించినట్లు తెలిపారు. తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, సుబ్రమణ్యం, రామకృష్ణ, వెంకటేష్, అమర్, ఉత్తన్న, బద్రీ, రమణ తదితరులు పాల్గొన్నారు.



## షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ఖాజీపేట (ప్రజా సీమ )**

ఖాజీపేట: మండల కేంద్రమైన ఖాజీపేట బస్టాండులో ఖాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లేందుకు కృషి చేశారని, కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్స్, సాంకేతిక విద్య వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో పైలట్‌గా పనిచేసిన రాజీవ్ గాంధీ 40 ఏళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశంలో అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా నిలిచారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, ఓబుల్ రెడ్డి, మహబూబ్ బాషా, ఈ. మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ అభివృద్ధిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పాత్ర అమోఘం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ప్రశంసలు


- పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ)**

: భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని మదనపల్లె దొంతివీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జయంతిని దేశవ్యాప్తంగా సద్భావనా దివస్ గా నిర్వహిస్తారని వివరించారు.దేశంలో శాంతి,మత సామరస్యం,జాతీయ ఐక్యత మరియు సోదరభావాన్ని పెంపొందించడం సద్భావనా దివస్ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.దేశంలో టెలికాం విప్లవానికి,కంప్యూటరీకరణకు పునాదులు వేయడంతో పాటు,18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడంలో స్వర్గీయ ప్రదానమంత్రి రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని వివరించారు.బీజేపీ అవలంబించే సిద్ధాంతాలు,మతపరమైన విధానాలు సమాజంలో విభేదాలను పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి అధికారంలోకి వస్తే ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ప్రజా జీవనం విధానాలపై విఘాతం కలిగిస్తున్నాయని,ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయన్నారు.రాజీవ్ గాంధీ వారసుడిగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశంలో కీలక మార్పులు జరిగి,యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి,స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షరీఫ్,విశ్రాంత మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి.ఈశ్వరయ్య,మదనపల్లె పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్,మదనపల్లె మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అలీ,మాజీ బీసీ అధ్యక్షులు నాగరాజ,మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,నాయకులు హబీబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన యువత పాల్గొన్నారు.



# అనంతరాజ సాగరాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి.





## చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్

**ఖాజీపేట (ప్రజా సీమ )**

రాయలసీమ నీటిపారుదల చరిత్రలో విశిష్ట స్థానమున్న పోరుమామిళ్ల అనంతరాజ సాగరాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. విజయనగర సామ్రాజ్య కాలంలో క్రీ.శ. 1369లో భాస్కర భవదూరుడు నిర్మించిన ఈ చెరువు మధ్యయుగ నీటిపారుదల నిర్మాణ కౌశల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.చెరువు కట్టపై ఉన్న శాసనం నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక వివరాలను వెల్లడిస్తోంది. వేలాది మంది కార్మికులు, ఎడ్లబండ్లతో నిర్మించిన ఈ చెరువుకు నాలుగు తూములు ఏర్పాటు చేశారు. కొండలు, మట్టి కట్టలు, రాతి నిర్మాణాలతో రూపొందిన అనంతరాజ సాగరం నేటికీ చారిత్రక, ఇంజినీరింగ్ విశేషాలకు ప్రతీకగా ఉంది.చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతాన్ని సంరక్షిస్తూ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే రాయలసీమ చరిత్రను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.



# పాత్రికేయుల పై దాడులు సహించేది లేదు

## ఏపీయూడబ్ల్యూజే నాయకులు

### విశాలాంధ్ర విలేకరి గోవిందపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏవో కు వినతి పత్రం అందజేత

**రాజంపేట (ప్రజాసీమ):**

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై వార్త రాశారనే కారణంతో విశాలాంధ్ర విలేకరి గోవిందుపై సంబంధిత ఆక్రమణ దారుడు దాడికి పాల్పడిన ఘటనను గురువారం ఏపీయూడబ్ల్యూజే నాయకులు తీవ్రంగా ఖండించి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ఏవో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాలూకా ఉపాధ్యక్షులు తేజం రవిచంద్ర ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు మోడపోతుల రామ్మోహన్, త్రివిక్రమ్,రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై వార్త రాయడం జర్నలిస్టుల విధిలో భాగమని, వార్తపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తి తన వద్ద ఉన్న భూ హక్కులకు సంబంధించిన ఆధారాలను అధికారులకు సమర్పించి చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అంతేకానీ జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు.విలేకరి గోవిందు పై దాడికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా, నిబద్ధతతో ప్రజా



సమస్యలపై వార్తలు రాస్తున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ఆందోళనక రమన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులంతా ఐక్యంగా నిలిచి పాత్రికేయులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా దాడికి పాల్పడిన జనసేన నాయకులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారిపై కేసు నమోదు చేయించి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓబులేసు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి, పెయ్యాల శివ,కళ్యాణ్, కమిటీ సభ్యులు రాయలు, నరసింహ, రవీంద్ర, దుర్గయ్య,సుధాకర్, దివాకర్, సునీల్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం,,





## కుడుములూరు లో సబ్ కలెక్టర్‌తో కలిసి చమర్తి జగన్మోహన్ రాజు విస్తృత పర్యటన

**ఒంటిమిట్ట, (ప్రజా సీమ)**

రాజంపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా, మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాలే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. గురువారం ఒంటిమిట్ట మండలం కుడుములూరు గ్రామంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన , కడప ఆర్డీవో మురళి , తహసీల్దార్ దామోదర్‌రెడ్డి లతో కలిసి ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

**తాగునీటి ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం,,**

గ్రామ ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ (మినరల్ వాటర్) ప్లాంట్‌ను అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్లాంట్ నిర్వహణ, సరఫరా తీరును స్వయంగా పరిశీలించారు.

**126 మంది మత్స్యకారులకు ఇళ్ల పట్టాలు,,**

గ్రామంలోని 126 మంది అర్హులైన మత్స్యకారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి, అర్హులందరికీ త్వరితగతిన పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**గ్రావెల్ రోడ్డు అభివృద్ధిపై చర్చ,,,**

గ్రామంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిన గ్రావెల్ రోడ్డును పరిశీలించి, త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులతో చర్చించారు.

**భూ సమస్యలు - ఆక్రమణలపై ఆరా,,**

ప్రభుత్వ భూముల ఆక్రమణలు, హద్దుల సమస్యలపై గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ నిబంధనల



ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, ఈశ్వరయ్య, సాలాబాదు బుజ్జి, రమణ, చెన్నయ్య, పెద్ద రమణ, నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, పత్తి సుబ్బరాయుడు, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారు స్వయంగా సబ్ కలెక్టర్, జిల్లా అధికారులను గ్రామానికి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం పట్ల కుడుములూరు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజాసీమ

# ప్రజలకు అనువైన చోట మరుగుదొడ్లను నిర్మించాలి

**- ప్యారానగర్ సచివాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణం వద్దు**

**- 22వ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ రేగడి ప్రసాద్ కుమార్ డిమాండ్**

మదనపల్లె (ప్రజా సీమ) :

22వ వార్డు పరిధిలోని ప్యారానగర్ సచివాలయం ఎదుట ప్రజా మరుగుదొడ్ల నిర్మాణ పనులు నిలిపివేసి,ప్రజలకు అనువైన చోట నిర్మించాలని టిడిపి వార్డు ఇంచార్జ్ రేగడి ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు.గురువారం మరుగుదొడ్లు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని పాత్రికేయులకు ప్రత్యక్షంగా చూపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణానికి ఎంపిక చేసిన ప్రదేశంలో సరైన డ్రైనేజీ సౌకర్యం,నీటి సరఫరా,మరుగుదొడ్ల వ్యర్థాలను సురక్షితంగా బయటకు పంపించే వ్యవస్థను వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు.ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రజా మరుగుదొడ్లు భవిష్యత్తులో ప్రజారోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశముందన్నారు. అందువల్ల నిర్మాణానికి ముందు స్థల పరిశీలన,సాంకేతిక అనుమతులు,డ్రైనేజీ వాటర్ సౌకర్యాలు,వ్యర్థాల నిర్వహణ విధానం వంటి అంశాలను మునిసిపల్ అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాధనం దుర్వినియోగం లేదా నిబంధనలకు విరుద్ధంగా బిల్లింగ్ జరిగిందనే అనుమానాలు ఉంటే,వాటిపై స్వతంత్రంగా పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు.ఈ వ్యవహారంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్,టౌన్ ఇంజినీరింగ్ అధికారులు మరియు స్వచ్ఛ భారత్ విభాగానికి సంబంధించిన ఏఈ పాత్రపై కూడా ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా పరిశీలన చేయాలని కోరుతున్నామన్నారు.మరుగుదొడ్ల నిర్మాణ పనులను నిలిపివేసి పరిశీలించాలని కోరుతూ ఇప్పటికే ఫిర్యాదు నంబర్ : ఏఎన్ఎంవై 20260708375 ద్వారా పీజీఆర్ఎస్ నందు జిల్లా కలెక్టర్ కి అర్జీ సమర్పించామన్నారు.అయితే ఇప్పటి వరకు ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరగకపోవడం ఆందోళన



కలిగిస్తోందన్నారు .ప్యారానగర్ సచివాలయం ఎదుట జరుగుతున్న ప్రజా మరుగుదొడ్ల నిర్మాణంపై తక్షణమే స్థలపరిశీలన నిర్వహించాలని,నిర్మాణ ప్రదేశంలో నీరు,డ్రైనేజీ,వ్యర్థాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా లేదా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు,అంచనాలు,టెండర్/వర్క్ ఆర్డర్,కొలతలు మరియు బిల్లులను తనిఖీ చేయాలన్నారు.గతంలో ఇచ్చిన ఏఎన్ఎంవై 20260708375 ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే పనులను వెంటనే నిలిపివేయాలన్నారు.ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.విచారణ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచి పారదర్శకతను కాపాడాలని కోరారు.మా పోరాటం ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని,ప్రజలకు ఉపయోగపడే స్థలంలో మౌలిక సదుపాయాలు మాత్రమే నిర్మించాలని ప్రజారోగ్యానికి ఎలాంటి ముప్పు కలగకూడదనే ప్రజా ప్రయోజనంతో ఈ అంశాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై తక్షణమే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

# మంచి ప్రభుత్వానికి ప్రజలు మరింత మద్దతు ఇవ్వాలి,

**టిడిపి నాయకురాలు ముక్కా వరలక్ష్మి**

పుల్లంపేట,(ప్రజా సీమ)

ప్రజల కోసం పనిచేస్తూ నిరంతరం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతున్న మంచి ప్రభుత్వానికి ప్రజల మద్దతు మరింత అవసరమని, కూటమి ప్రభుత్వంతోనే అందరికీ మేలు జరుగుతుందని టిడిపి నాయకురాలు ముక్కా వరలక్ష్మి తెలియజేశారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి సూచనల మేరకు ముక్కా వరలక్ష్మమ్మ టి.డి.పి మండల అధ్యక్షుడు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి తెలియజేసి మంచి ప్రభుత్వానికి అండదండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గడి రామచంద్ర రెడ్డి, చిన్నం శివయ్య,మాజీ అధ్యక్షులు ఆరెసుధాకర్ నాయుడు, కేసినేని నారాయణ నాయుడు, సింగం ఆదినారాయణరెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, బీసీ నాయకులు భీమ్మిశెట్టి నారాయణ,పొలిచెర్ల యానాది, గంగాధర్, బోద రమణయ్య, దిగదారి మురళి,శంకర్,శంకర్ రెడ్డి రామచంద్ర రెడ్డి, జి.కే సుబ్బారెడ్డి పోలు ప్రేమకుమార్, కోనంకినారాయణ, ఓలేటివెంకట్,కావుటూరునాగేశ్వరనాయుడు ,తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసిన ఏజెంటిక్ ఏఐ వర్క్‌షాప్





**- హాజరైన స్మార్ట్‌బ్రిడ్జ్ అసోసియేట్ పార్టనర్‌షిప్స్ ప్రతినిధి కంచర్ల సాయిప్రియ**

మదనపల్లె (ప్రజా సీమ)

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యూజీసీ - ఆటనమస్ )లో ఎంపవరింగ్ యూత్ ఫర్ ది ఏజ్ ఆఫ్ ఏజెంటిక్ ఏఐ అనే అంశంపై మూడు రోజుల ప్రాక్టికల్ వర్క్‌షాప్ గురువారం వైభవంగా ముగిసింది.స్మార్ట్‌బ్రిడ్జ్,నాస్కామ్ (నాస్కమ్) ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వర్క్‌షాప్‌కు స్మార్ట్‌బ్రిడ్జ్ అసోసియేట్ పార్టనర్‌షిప్స్ ప్రతినిధి కంచర్ల సాయి ప్రియ మరియు వారి బృందం ముఖ్య వక్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరు చుకోవాలని సూచించారు ఏజెంటిక్ ఏఐ సాంకేతికత భవిష్యత్తు పరిశ్రమలకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మాట్లాడుతూ ఇటువంటి ప్రాక్టికల్ హాండ్స్-ఆన్ శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులలో ఆవిష్కరణల దృక్పథాన్ని పెంచుతాయని,గూగుల్ ప్రాంప్ట్ డిజైన్ ల్యాబ్స్ మరియు సర్వీస్‌నౌ వంటి సాంకేతికతలలో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కన్వీనర్ (డీన్ ఆఫ్ అకాడమిక్స్) డాక్టర్ వివిఎన్ భాస్కర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శకంలో విద్యార్థులను గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేయడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు .కో-ఆర్డినేటర్ (హెచ్.ఓ.డి,సీఎస్ఈ (ఏఐ) డాక్టర్ ఎస్.రోషిణి మాట్లాడుతూ ప్రాక్టికల్ అప్లికేషన్లు,వైబ్ కోడింగ్ మరియు ఏఐ - ఐఅసిస్టెడ్ డెవలప్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఈ 3 రోజుల ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.అనంతరం స్మార్ట్‌బ్రిడ్జ్ ప్రతినిధి కంచర్ల సాయిప్రియ మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఏఐ ఫండమెంటల్స్,గూగుల్ ల్యాబ్స్ మరియు ప్రాక్టికల్ ప్రాజెక్ట్‌లను నేర్చుకుని,భవిష్యత్తులో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు ఆర్.రామమోహన్ రెడ్డి (సెక్రటరీ అండ్ కరస్పాండెంట్) ,ఎం.నాగమల్లారెడ్డి (ప్రెసిడెంట్) నిర్వాహకులను మరియు హాజరైన విద్యార్థులను అభినందించారు.ఈ వర్క్‌షాప్‌లో వివిధ విభాగాల అధ్యాపకులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖాజీపేటలో దోమల దినోత్సవ అవగాహన ర్యాలీ

ఖాజీపేట, ( ప్రజా సీమ )

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఖాజీపేట, పుల్లూరు 1, 2 ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.దోమల అభివృద్ధి ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆరవ ఇళయరాణి, ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, సూపర్‌వైజర్ బి. కృష్ణప్రియ, శోభన్‌బాబు, ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఇంటింటికీ టీడీపీ. ప్రజలతో మమేకమైన ముక్కా వరలక్ష్మమ్మ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు





**బొగ్గుడి రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం.. పలువురికి పార్టీ కండువాలు**

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సూచనలతో పుల్లంపేటలో గురువారం 'ఇంటింటికి తెలుగుదేశం' డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ, పుల్లంపేట మండల టీడీపీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మమ్మ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజల సమస్యలను స్వయంగా విన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వానికి ప్రజలు మరింత సహకారం అందిస్తే రానున్న రోజుల్లో పుల్లంపేట ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముక్కా వరలక్ష్మమ్మ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.యువ నాయకుడికి ప్రశంసలు.. పలువురికి టీడీపీ కండువాలుముక్కా వరలక్ష్మమ్మ పుల్లంపేటకు చేరుకున్న సందర్భంగా టీడీపీ యువ నాయకుడు బొగ్గడి రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు బాణాసంచా కాల్చడంతో పాటు డ్రమ్స్, వాయిద్యాలతో సందడి చేశారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలను సమీకరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొగ్గుడి రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిని ముక్కా వరలక్ష్మమ్మ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె కోరారు.అనంతరం ముక్కా వరలక్ష్మమ్మ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నం శివయ్య, మాజీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, కేసినేని నారాయణ నాయుడు, సింగం ఆదినారాయణరెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, బీసీ నాయకులు భీమిశెట్టి నారాయణ, పొలిచెర్ల యానాది, గంగాధర్, బోద రమణయ్య, దిగదారి మురళి, శంకర్, శంకర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, జి.కె. సుబ్బారెడ్డి, పోలు ప్రేమకుమార్, కోనంకి నారాయణ, ఓలేటి వెంకట్, కావుటూరు నాగేశ్వరనాయుడు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే సంక్షేమ పాలన

**- డోర్ టూ డోర్ కార్యక్రమంలో బిటెక్ రవి**

వేంపల్లె ప్రజాసీమ:

పేదల ముంగిటకే సంక్షేమ పాలన కొనసాగుతుందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి అన్నారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో డోర్ టూ డోర్ కార్యక్రమంలో బిటెక్ రవి, మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి కూటమి సంక్షేమ పాలనపై ప్రజలతో కలిసి మమేకమై ఆయా సమస్యలపై ఆరాతీసారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు లబ్ధి చేకూరితుందని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామగంగిరెడ్డి, తిప్పారెడ్డి, మోహన్ రెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు వీరబద్ర, పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, నాయకులు జబిబుల్లా, మడకశ్రీను, డక్కారమేష్, నాగరాజు, పూలబక్షు, యాసిన్, గంగాధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మారుతి, వెల్డింగ్ బాషా, తక్కెల షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిన ప్రభుత్వం గద్దె దిగాలి

## 12వ పీఆర్సీ కమిషన్వెంటనే ఏర్పాటు చేయాలి:ఎస్టీయూ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షుడు జి. ఆదినారాయణరెడ్డి

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను గాలికొదిలేసిందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి. ఆదినారాయణరెడ్డి విమర్శించారు.గురువారం పుల్లంపేట మండలంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమస్యల సేకరణ--సభ్యత్వ స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా ఇప్పటివరకు 12వ పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయలేదని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాల (డీఏ) చెల్లింపులపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయించబోమని గతంలో ప్రకటించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆదినారాయణరెడ్డి అన్నారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస టైం స్కేల్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టేందుకు ఉపాధ్యాయ లోకం సిద్ధంగా ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వి. సిద్దయ్య, రాష్ట్ర కౌన్సిలర్ బి. నరేంద్రనాథ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి డి. హరినాథ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ జి.పి. హైమావతి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపిలోకి పలు కుటుంబాలు చేరిక

## - పార్టీ కండువాతో బిటెక్ రవి ఆహ్వానం

వేంపల్లె ప్రజాసీమ:

తెలుగుదేశం పార్టీలోకి పలు కుటుంబాలు చేరాయి. నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి ఆ కుటుంబాలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గురువారం టిడిపి నాయకుడు రెడ్డిశివ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ కాలనీకి చెందిన దాదాపు పది కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమం, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై ఆ పార్టీలోకి చేరినట్లు వెల్లడించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి బాట వైపు నడిపిస్తోందని, నియోజకవర్గ బాధ్యుడైన బిటెక్ రవి పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలు 17వ వార్డులో నరకప్రాయం

## రోడ్లు, డ్రైనేజీలపై మహిళ లు ఆవేదన

### మురుగునీటితో నిండిన వీధులు.. పెరుగుతున్న దోమల ఉధృతి

### -పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ దుస్థితా?





కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మహిళ లు విజ్ఞప్తిగొల్లప్రోలు 17వ వార్డులో కనీస మౌలిక సదుపాయాలు కరువై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వార్డులో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారడమే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తోందని, దీంతో పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లుతున్నాయని వారు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందనిమహిళ లు ఆందోళన వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులా?**

డిప్యూటీ సీఎం, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలోనే ఇలాంటి దారుణ పరిస్థితులు నెలకొనడం బాధాకరమని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, వార్డులో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు వల్లభశెట్టి గంగ, కెలంగి ఆదిలక్ష్మి, అనిశెట్టి తులసి, గొల్లపల్లి గంగ, యాళ్ల జ్యోతి, భారతల లక్ష్మి, గంట వేణి, వడ్డీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# తూమాటి మాధవరావుకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అభినందనలు

పీలేరు ప్రజసీమ :

పీలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి గురువారం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలో నూతనంగా శాసనమండలి డిప్యూటీ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నికైన తూమాటి మాధవరావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన తూమాటి మాధవరావు నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషించాలని చింతల రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు.పదవిలో రాణిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా తూమాటి మాధవరావు చింతల రామచంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చించినట్లు సమాచారం.



# రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యాలయ నిర్మాణానికి భూసర్వే

## - రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్న పఠాన్ ఖాదర్ ఖాన్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి

మదనపల్లె (ప్రజా సీమ) :

రాజంపేట పార్లమెంట్ కేంద్ర కార్యాలయానికి నూతన కార్యాలయ భవనం నిర్మించేందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు సూచన మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి పార్టీ నాయకులు గురువారం స్థల సరిహద్దులను పరిశీలించి,సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,దేవరింటి శ్రీనివాసులు,చంద్రశేఖర్ నాయుడు,లక్ష్మన్న,జన వలసపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.రాజంపేట పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేలా ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయాన్ని నిర్మించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యాలయం నిర్మాణం పూర్తి అయితే తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.



# మదనపల్లె అభివృద్ధికి చొరవ చూపి,ప్రజల దాహార్తిని తీర్చాలి

## - పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లు విస్తరణ చేపట్టాలి

## - అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె (ప్రజా సీమ) :

119 సంవత్సరాల చరిత్ర కలిగిన మదనపల్లె ప్రజలు జిల్లా ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరవేర్చారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.అమరావతిలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ప్రధాన రోడ్లును విస్తరించాలని కోరారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె పట్టణం ఏర్పాటైన అనంతరం ట్రాఫిక్ సమస్య మరింత క్లిష్టంగా మారిందని పేర్కొన్నారు.శత సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన మరియు రవీంద్ర నాథ్ ఠాగూర్ బెంగాలీ నుంచి ఆంగ్లంలోకి తర్జుమా చేసి దేశానికి జాతీయ గీతం జనగణమనను అందించిన బీటీ కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని,ప్రభుత్వాన్ని కోరారు.రెండు లక్షలకుపైగా జనాభా కలిగిన మదనపల్లె పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం 135 ఎకరాల్లో చిప్పిలి ఎస్ఎస్ ట్యాంక్,175 ఎకరాల్లో గుట్టకిందపల్లె ఎస్ఎస్ ట్యాంకులు నిర్మాణం చేసిన మరమ్మత్తు పనులు పూర్తికాకపోవడం వలన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో నీటిని నింపలేని పరిస్థితి నెలకొందన్నారు.కాగా మదనపల్లె సమ్మర్ స్టోరేజీలను గత ఏడాది ఇరిగేషన్ మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు పూర్తి చేయడానికి సుమారు 20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.అదేవిధంగా టమోటా ఎగుమతుల్లో ఆసియా ఖండానికె అతి పెద్ద మార్కెట్ యార్డుగా గుర్తింపు పొందిన మదనపల్లె టమోటా రైతుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని టమోటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సభ ద్వారా ముఖ్యమంత్రి కోరారు.



# సూర్యుడు చెరువు ఆక్రమణలపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

## -చెరువును త్వరలో సర్వే చేస్తామని వెల్లడి

కాకినాడ జిల్లా ప్రజా సీమ

గొల్లప్రోలు పట్టణ పరిధిలో గల సూర్యుడు మంచినీటి చెరువు ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదుపై కమిషనర్ దివిజా సంపతి స్పందించారు.గురువారం ఆమె సూర్యుడు చెరువును సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు.రికార్డుల్లో ఉన్న చెరువు విస్తీర్ణం,ప్రస్తుతం ఉన్న చెరువు పరిస్థితిని కమిషనర్ నిశితంగా పరిశీలన జరిపారు.చెరువు సమీపంలో ఉన్న సినిమా థియేటర్ ను,పరిసర ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ ఫిర్యాదుదారుడు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సుమారు 13 ఎకరాలకు పైగా ఉండాల్సిన సూర్యుడు చెరువు గర్భాన్ని సమీపంలో ఉన్న ఒక సినిమా థియేటర్ యాజమాన్యంతో పాటు మరికొందరు కలిసి 4 ఎకరాలకు పైగా ఆక్రమించారని గొల్లప్రోలుకు చెందిన ఉలవశెట్టి శ్రీను గత సోమవారం పిఠాపురంలోని 'పాడ' కార్యాలయంలో పిడికి ఫిర్యాదు చేశారు.అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా చెరువు గట్టుపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి, థియేటర్‌కు విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనివల్ల ఆ రహదారి గుండా ప్రయాణించే బాటసారులకు ప్రమాదం పొంచి ఉందని,ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించాలని కోరారు.శ్రీను ఇచ్చిన ఫిర్యాదుపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పందించిన కమిషనర్ దివిజా సంపతి చెరువు వద్దకు చేరుకుని పరిశీలన జరిపారు.ఫిర్యాదుదారుడి నుంచి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెరువు గర్భాన్ని మొత్తం నిష్పక్షపాతంగా సర్వే చేయించి తక్షణం ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ ను శ్రీను కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణలను గుర్తించినట్లయితే నివేదిక ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయానికి ఆదేశాలు పంపినట్లు తెలిపారు.సూర్యుడు చెరువును త్వరలో సర్వే చేయడం జరుగుతుందని,సర్వేలో ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే ఎంతటి వారివైనా సరే ఆక్రమణలను కచ్చితంగా తొలగించడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఫిర్యాదుదారుడు శ్రీను పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అర్ధరహితం

## - బిజెపి నేత గాలిహరిప్రసాద్

**వేంపల్లె ప్రజాసీమ:**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం అర్ధరహితం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ పై విమర్శలు చేసే ముందు ఆ సంస్థ దేశం కోసం చేసిన సేవలపై రాహుల్ గాంధీ తెలుసు కోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, వరదలు వచ్చినప్పుడు సామాజిక సేవల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక సేవ, బాధ్యత వంటి విలువలు ప్రజల్లో పెంపొందించడమే ఆ సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఆర్ఎస్ఎస్ ని విమర్శలు చేయడం ద్వారా బిజెపి ని బలహీన పర్చగలమని భావిస్తే అది కేవలం భ్రమ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, పుష్పలత, రవియాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి

## - పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగించకూడదు

## - వేంపల్లె సీఐ టి.నరసింహులు

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ని పాటించాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు వెల్లడించారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. పాదాచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించకూడదని, తమకు నిర్దేశించిన మేరకే వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ట్రాఫిక్ కి, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# తట్టి ఉత్తమ రెడ్డి శుభస్వీకరణకు తరలి వచ్చిన వైసీపీ నేతలు

## - హాజరైన నిసార్ అహమద్,నరేష్ కుమార్ రెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి తండ్రి తట్టి ఉత్తమ రెడ్డి 11వ రోజు శుభస్వీకరణ కార్యక్రమం మదనపల్లెలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్,మాజీ శాసనమండలి సభ్యుడు బి.నరేశ్ కుమార్ రెడ్డి పాల్గొని తట్టి శ్రీనివాసులు రెడ్డి మరియు నాగరాజ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని తెలియజేశారు.ఉత్తమ రెడ్డి మృతి కుటుంబ సభ్యులకు,బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,ఎన్.ఇర్ఫాన్ ఖాన్,బాలకృష్ణా రెడ్డి,సిపి వేణుగోపాల్ రెడ్డి,సిద్ధల వేమారెడ్డి,ఈశ్వర్ నాయక్,బయ్యా రెడ్డి,మాధవ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మాలేపాడు చలపతి,నాగమణి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివ రెడ్డి,బాలాజీ నాయక్,మహేశ్వర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సంస్కరణల రూపశిల్పి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ






## - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా ప్రశంసలు

## - పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా జయంతి వేడుకల నిర్వహణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారత మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అలాగే కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ,కాంగ్రెస్ పార్టీకి రాహుల్ నాయకత్వంలో పూర్వవైభవం తీసుకు రావడానికి పునరంకితం కావాలన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె బాషా మాట్లాడుతూ భారత దేశఅభివృద్ధికి,ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు.నవ భారత నిర్మాత,యువతకు స్ఫూర్తి ప్రధాతగా మాజీ ప్రధాని ఆనాడే సమాచార సాంకేతిక విప్లవానికి, పంచాయతీ రాజ్,వ్యవసాయ,పరి పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి,అన్నమయ్య జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కొండపల్లి ఆనంద్,చిన్నికృష్ణులు మాట్లాడుతూ దేశంలో శాంతి,మత సామరస్యం,ఐక్యతను పెంపొందించాలనే సందేశంతో జరుపుకోవడమే సద్భావనా దినోత్సవ ఉద్దేశ్యమన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని,శాంతి ,సౌభ్రాతృత్వం,సమానత్వంతో కూడిన బలమైన దేశ నిర్మాణానికి కృషి చేద్దామని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ ఖాన్,అజ్మత్ ,సాహెబ్ పీర్,బషీర్ ,షరీఫ్,షబీనా,నజీంలు పాల్గొన్నారు.అనంతరం పలువురిని కాంగ్రెస్ పార్టీలోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# భారతదేశ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





## - ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ స్పష్టం

## - పార్టీలో చేరిన యువతకు సాదర ఆహ్వానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ నాయకత్వంలో మరియు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బి.శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేష్ ,విజయ్ కుమార్,ప్రదీప్, సంతోష్, హర్తిక్, మౌర్య, మమ్ము, అరుణ్ కుమార్, మంజునాథ్ ,కార్తీక్ ,గౌరీష్, భాను ప్రకాష్,అనిల్ కుమార్ పలువురు యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎస్.రెడ్డీ సాహెబ్,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ భారతదేశం కాంగ్రెస్ పాలనలో ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.సుమారు 50 సంవత్సరాలపాటు దేశాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని అన్నారు.నేడు దేశం సర్వతోముకాభివృద్ధికి నాటి కాంగ్రెస్ పార్టీ సంస్కరణలే కారణంగా వివరించారు.పంచవర్ష ప్రణాళిక ద్వారా భారీ నీటి పారుదల ప్రాజెక్టులు అయిన బక్రానంగల్,నాగార్జున సాగర్ నిర్మించడం జరిగిందని వివరించారు. హరిత విప్లవం ద్వారా ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసేందుకు 1960,1970 దశకాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విప్లవానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు.1980 మరియు 1990లలో రాజీవ్ గాంధీ పాలనతో సహా టెలికాం రంగంలో వచ్చిన మార్పులు,సాఫ్ట్వేర్ పరిశ్రమకు ప్రోత్సాహాలు భారతదేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్గా ఐఐటీ, ఐఐఎం,ఎయిమ్స్ లాంటి ప్రతిష్టాత్మక విద్యా మరియు వైద్య సంస్థలను ఏర్పాటు చేసి టెలి కమ్యూనికేషన్ ను అభివృద్ధి చేశారన్నారు. విద్యా హక్కు చట్టం,సమాచార హక్కు చట్టం ద్వారా పౌరుల హక్కులను పటిష్టం చేసిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి,స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షరీఫ్,విశ్రాంత మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి.ఈశ్వరయ్య ,మదనపల్లి పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్నగర్,మదనపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అలీ,మాజీ బీసీ అధ్యక్షులు నాగరాజ,మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజంలో శాంతి, సోదరభావం ఎంతో అవసరం

## - వేంపల్లె సీఐ టి.నరసింహులు

## - మానవత ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**వేంపల్లె ప్రజాసీమ:**

సమాజంలో శాంతి స్థాపన, సోదరభావం ఎంతో అవసరమని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. గురువారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ కొనసాగింది. ప్రతి ఒక్కరూ మానవత విలువల పాటించి, ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేయాలని, ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహద పడేలా జీవిత పయణం కొనాసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవత వేంపల్లె శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి, అధ్యక్షుడు సుభాష్, జిల్లా సంయుక్త కార్యదర్శి డా.యోగీశ్వర బాబు, రాజారాం, రామ్మోహన్ రెడ్డి, బాలాజీ, అరవింద్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ఖాజీపేట (ప్రజా సీమ )**

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు కడపలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత, కే.సీ. కెనాల్ ప్రాజెక్టు మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి కలిసి పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జడ్పీటీసీగా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా, కడప నగర తొలి మేయర్‌గా, కమలాపురం ఎమ్మెల్యేగా రెండుసార్లు సేవలందించి అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడని కొనియాడారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని రెడ్యం సోదరులు ఆకాంక్షించారు.



# రాజంపేటలో దారుణ హత్య

## కత్తితో దాడి చేసి వ్యక్తి హత్య..

**నిందితుడి కోసం పోలీసుల గాలింపు**



రాజంపేట (ప్రజా సీమ): కడప జిల్లా రాజంపేట పట్టణంలోని సుద్ధగుంతల ప్రాంతంలో గురువారం సాయంత్రం దారుణ హత్య జరిగింది. చిలకాల పెంచలయ్య (64) అనే వ్యక్తిపై సాదు శెట్టి నరసింహ (58) అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు తెలుస్తోంది. తీవ్ర కత్తిపోట్లకు గురైన పెంచలయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు.. మృతుడు పెంచలయ్య, నిందితుడు నరసింహ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారని, పాల వ్యాపారం చేస్తున్నారని తెలుస్తోంది. కుటుంబ వ్యవహారాలకు సంబంధించిన వివాదమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే హత్యకు అసలు కారణం ఏమిటన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. దాడి అనంతరం నరసింహ అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న రాజంపేట పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. హత్యకు దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టి, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

# సమాజానికి తప్పుడు సందేశం ఇచ్చే రోల్స్ చేయను: నటుడు సిద్ధార్థ్



ప్రముఖ నటుడు సిద్ధార్థ్ తన వైవిధ్యమైన నటనతో ఎప్పుడూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'ఆపరేషన్ సఫేద్ సాగర్' వెబ్ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతూ సంచలనం సృష్టిస్తోంది. ఈ సిరీస్‌లో సిద్ధార్థ్ తన అద్భుతమైన అభినయంతో మరోసారి విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ తరుణంలో సినిమాల్లో పాత్రలను ఎంపిక చేసుకునే విషయంలో తాను కచ్చితంగా పాటించే కొన్ని కఠినమైన నియమ నిబంధనల గురించి సిద్ధార్థ్ తాజాగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.సినిమాల్లో హీరో అంటే కేవలం గ్లామర్ పాత్రలే కాదని, నటుడిగా తన పరిధులకు తగినట్టుగానే ప్రాజెక్ట్‌లను ఎంచుకుంటానని సిద్ధార్థ్ స్పష్టం చేశారు. ప్రతి సినిమాలోనూ తానే ప్రధాన హీరోగా నటించాలనే మూస పద్ధతిని తాను ఎప్పుడూ నమ్మలేదన్నారు. ఒకవేళ తాను హీరోగా కనిపించని చిత్రాల్లో నటిస్తే, కేవలం ఒక నటుడిగానే ప్రేక్షకులను అలరిస్తానని తెలిపారు. అయితే, పూర్తిగా నెగెటివ్ షేడ్స్ ఉన్న ఒక చెడ్డ పాత్రను పోషించి, ఆ వ్యక్తి తప్పులు చేస్తున్నప్పటికీ అతడే గొప్పవాడని, రియల్ హీరో అని ప్రేక్షకులను భ్రమపెట్టేలా తప్పుదోవ తొక్కించే పాత్రలను తాను ఎప్పటికీ చేయనని కుండబద్దలు కొట్టారు. ఒకవేళ అలా చేస్తే అది తన వ్యక్తిగత సిద్ధాంతాలకు విరుద్ధం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే సినిమాల్లో ఐటెం సాంగ్స్‌లో నటించడంపై సిద్ధార్థ్ తన వ్యతిరేకతను మరోసారి గట్టిగా వ్యక్తపరిచారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఇప్పటివరకు ఎప్పుడూ ఐటెం సాంగ్స్‌లో భాగం కాలేదని, భవిష్యత్తులోనూ చేయనని ఆయన స్పష్టం చేశారు. ఒక మహిళా నటిని నలుగురు పురుషుల మధ్య ఉంచి, ఆమెను కించపరిచేలా లేదా అసభ్యంగా ప్రవర్తించేలా సాగే ప్రత్యేక గీతాలను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తానని ఆయన చెప్పుకొచ్చారు.అయితే, సినిమాల్లో విలన్ పాత్రలు చేయడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సిద్ధార్థ్ స్పష్టం చేశారు. ఒకవేళ తాను విలన్‌గా నటిస్తే, ఆ పాత్రలో అరాచకాలు చేయడానికి అంగీకరిస్తానని, ఎందుకంటే కథ ప్రకారం ఆ సినిమాలో తప్పులు చేసిన విలన్ చివరకు సరైన శిక్ష అనుభవించి అంతం అవుతాడని గుర్తుచేశారు. కానీ, సమాజంలో నేరాలు చేస్తూ, మహిళలను తక్కువ చేసి చూపిస్తూ, చివరకు ఎలాంటి శిక్ష పడకుండా హీరోలా విజయం సాధించే పాత్రలను మాత్రం తాను ఎప్పటికీ అంగీకరించబోనని తేల్చిచెప్పారు. థియేటర్ల నుంచి బయటకు వచ్చే ప్రేక్షకులు అలాంటి తప్పులను ఆదర్శంగా తీసుకునేలా ప్రేరేపించే ఏ ఒక్క పాత్రకూ తాను న్యాయం చేయలేనని, తన సినిమాల ద్వారా ఎప్పుడూ సానుకూల దృక్పథాన్నే అందించడానికి ప్రయత్నిస్తానని సిద్ధార్థ్ వెల్లడించారు.

## ఆనంద్ దేవరకొండ 'ఎపిక్' నుంచి 'మనసా వాచా' మెలోడీ సాంగ్ విడుదల



ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' నుంచి తాజాగా ఒక అద్భుతమైన మెలోడీ సాంగ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'మనసా వాచా' అంటూ సాగే ఈ మ్యూజికల్ ట్రీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన మధురమైన బాణీలు ఈ పాటకు ప్రాణం పోశాయి. వినడానికి ఎంతో ప్రశాంతంగా, హృద్యంగా ఉన్న ఈ గీతాన్ని లెజెండరీ సింగర్ కె.ఎస్. చిత్ర మరియు చరణ్ శ్రీపతి ఎంతో అద్భుతంగా ఆలపించారు. వీరిద్దరి మాయాజాల గళం పాటలోని భావోద్వేగాన్ని మరింత ఎలివేట్ చేయగా, శ్రీహర్ష ఇమాని అందించిన అర్ధవంతమైన సాహిత్యం పాటలోని మాధుర్యాన్ని రెట్టింపు చేసింది.ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ సరసన వైష్ణవి కథానాయికగా నటిస్తుండగా, టాలెంటెడ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదలైన ఈ మెలోడీ సాంగ్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

## 'ఆషికీ 2' హీరోతో రొమాన్స్.. బాలీవుడ్‌కి భాగ్యశ్రీ భోర్సే

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనదైన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి భాగ్యశ్రీ భోర్సే బాలీవుడ్‌లో జాక్‌పాట్ కొట్టారు. 'ఆషికీ 2' ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్ సరసన ఆమె కథానాయకిగా నటించేందుకు రంగం సిద్ధమైంది. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మిలప్ జవేరి తెరకెక్కించనున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ టి-సిరీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గత నెలలో అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం, పూర్తి స్థాయి ఇంటెన్స్, వయొలెంట్ అండ్ మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మిలప్ జవేరి తనదైన శైలిలో హై-పిచ్ రొమాంటిక్ డ్రామాగా ఈ సినిమాను మలచనున్నారు. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ ఎమోషనల్ అండ్ లేయర్డ్ ఉన్న వైవిధ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో కథానాయకిగా భాగ్యశ్రీ భోర్సేను ఖరారు చేశాఈ ప్రాజెక్ట్ ఒక బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ అనే చెప్పాలి. గత కొద్దికాలంగా ఆమె సౌత్ ఇండస్ట్రీలో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో దూసుకెళ్తున్నారు. రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆమె, రౌడీ హీరో విజయ్ దేవరకొండతో 'కింగ్ డమ్', అలాగే స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తో కలిసి 'కాంత', ఇటీవల అఖిల్‌తో కలిసి లెనిన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నారు. హిందీలో ఇంతకుముందు కొన్ని చిన్న పాత్రలు చేసినప్పటికీ, ఇప్పుడు ఏకంగా టి-సిరీస్ లాంటి దిగ్గజ బ్యానర్‌లో, ఓ స్టార్ హీరో సరసన లీడ్ రోల్ చేయడం ఆమె కెరీర్‌కు మైలురాయిగా నిలవనుంది. త్వరలోనే చిత్ర యూనిట్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.



## శర్వానంద్ 'భోగి' సినిమా విడుదల వాయిదా.. అసలు కారణం ఇదే




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటునేకర్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా చిత్ర యూనిట్ నుంచి వెలువడిన సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రావడం లేదు. వీఎఫ్‌ఎక్స్ (ఎఖీశ) పనులకు మరింత సమయం పడుతుండటంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. సినిమాలోని విజువల్ స్కేల్, పీరియడ్ వరల్డ్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లను ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ఈ వాయిదా వేసినట్లు తెలిపారు. వీఎఫ్‌ఎక్స్ పనులు పూర్తిగా పూర్తయిన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు.

# మమితా బైజు ..మరో మూవీతో సిద్ధం

'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma